కథ

జస్ట్ అంతే

రా[illegible] సుమారు పదకొండు గంటలయ్యింది. ఎవరో తలుపు తట్టిన చప్పుడుకి గాఢ నిద్రలో విష్ణు మూ[illegible] ఉలికిపాటుగా లేచి [illegible]సుక్కుంటూ వచ్చి తలుపు తీసి గుమ్మంలో నిలబడ్డ బాబిగాడ్ని చూసి నిద్రమత్తెగిరిపో[illegible] ''బాబీ! ఇంత రా[illegible]త్రప్పుడు నువ్విలా వచ్చావేంటి?'' అడిగాడు.

''ప్లీజ్ అంకుల్ మీరు నన్నే[illegible] అడగొద్దు. ఇప్పటికీ చాలా టైర్డ్‌గా వుంది. దయ[illegible]చి ఈ రాత్రికి మీ ఇంట్లో ప్రశాంతంగా పడుకో[illegible]స్తే ఉదయం మీ ప్రశ్నలన్నింటికీ జవాబిస్తాను'' [illegible]న్న వాడి మాటలకు మరో ప్రశ్న వెయ్యాలనిపిం[illegible]లేదు.

''సరే లోపలకు రా. ఇం[illegible]కి నువ్విలా వస్తున్నట్టు మీ మమ్మీ, డాడీకి తెలు[illegible]?''

''భలే వారంకుల్. ఇంట్లో [illegible]ండి పారిపోయి వచ్చే వాళ్లెవరైనా మమ్మీ డాడీల[illegible] అడ్రసిచ్చి మరీ వస్తారా'' వాడు పరిహాసంగా నవ[illegible]తుంటే నివ్వెరపోయేడు విష్ణు.

''ఇంట్లోంచి పారిపోయొచ[illegible]వా? ఎందుకని?'' ఆశ్చర్యంగా అడిగేడు.

''ఎందుకో అదంతా ఉదయ[illegible]ం చెప్తానన్నానుగా. దయచేసి ఇప్పుడు నన్నొ[illegible]రిగా వదిలెయ్యండి. అన్నట్టు నేను మీ ఇం[illegible]కొచ్చినట్టు మమ్మీకి ఫోన్ చేసి చెప్తారేమో. అది నాకిష్టం లేదు. కాబట్టి మీరు చెప్పరనే [illegible] నమ్మకం'' అంటున్న పన్నెండేళ్ల బాబిగాడి మాటలు విష్ణును ఆలోచనల్లో పడేశాయి.

వయసుకు మించిన వా[illegible] తెలివితేటలు చూస్తుంటే పెద్ద తుపాను సృష్టిం[illegible] బోతున్నాడనిపించింది. ''సరే భోజనమైనా చేసే[illegible] లేదా?'' లోపలికొచ్చేక అడిగేడు.

''లేదు. నాకు ఆకలి కూ[illegible] లేదుకాబట్టి ఆ విషయం వదిలేసి నేనెక్కడ [illegible]పుకోవాలో ప్లేస్ చూపితేచాలు'' అన్నాడు.

వాడినలా ఆకలితో పడుక[illegible]బెట్టడం విష్ణుకు బాధగా తోచి ''నువ్వీ సోఫాలో కూర్చో. నేవెళ్లి పాలు కలిపి తీసుకొస్తాను. తా[illegible] పడుకోవచ్చు'' అంటూ విష్ణు ఫ్రిజ్‌లో ఉన్న పాలు తీసుకుని వంటింట్లోకి వెళ్లేడు.

''థాంక్యూ అంకుల్'' పా[illegible]ందుకుని తాగేక గ్లాసు కింద పెట్టి, ''అంకుల్ [illegible]నిక్కడే సోఫాలో పడుకుంటానుగాని మీరెళ్లి మీ రూమ్‌లో పడుకోండి. ఆంటీని లేపి డిస్టర్బ్ చె[illegible]య్యద్దు. అన్నట్టు వెళ్లేటప్పుడు లైటార్పి వెళ్లండి. లైటుంటే నాకు నిద్రపట్టదు'' అంటూ సోఫాలో [illegible]లుతున్న బాబిగాడ్ని చూసి విష్ణు విస్తుపోయా[illegible]ం. ''ఇంత పెద్ద హాల్లో ఒంటరిగా పడుకోటాని[illegible] నీకు భయమెయ్యదా'' అడిగేడు.

''భయం దేనికి? నాకిలా అ[illegible]వాటే. ప్లీజ్ టేక్ రెస్ట్. గుడ్ నైట్'' అంటూ కళ్లు [illegible]మూసుకుని నిద్ర కుపక్రమించటం చూసి విష్ణు ఏమనుకున్నాడో బీరువాలో దుప్పటి తెచ్చి బాబిగాడికి కప్పి ''బాబీ ఏదన్నా అవసరమైతే పిలవటం మర్చిపోకు నేనీ ఫక్క[illegible]రూమ్‌లోనే ఉంటాను'' చెప్పి వెళ్లిపోయేడు విష్ణు.

[illegible]పడకమీద వాలాడేగాని విష్ణుకు బాబిగాడి ఆలోచనల్[illegible] చాలాసేపు నిద్రపట్టలేదు. బాబిగాడు శ్రీనివాస్, నీరజలకు ఏకైక సంతానం. వాళ్లిద్దరూ జాబ్ హో[illegible]ల్డర్స్.

[illegible]ధునిక సౌకర్యాలతో అమర్చుకున్న ఓ స్వీట్ హో[illegible], కారు, కొడుకు కొండమీద కోతిని తెమ్మ[illegible]టే తెచ్చివ్వగల బ్యాక్‌గ్రౌండ్ వుండికూడా అమ్[illegible] నాన్నలను వదిలొచ్చిన కారణం ఏమయ్యు[illegible]టుంది? ఈ విషయంలో తప్పెవరిది? ఆలో[illegible]స్తూనే నిద్దట్లోకి జారుకున్నాడు విష్ణు.

[illegible]దయం విష్ణు నిద్రలేచి వచ్చేసరికి బాబిగాడు స్నాన[illegible] చేసి ఫ్రెషప్ అయి హాల్లో కూర్చుని కన్పించాడు.

''[illegible]డ్‌మార్నింగ్ అంకుల్''

''[illegible]మార్నింగ్. కాఫీ తాగేవా?'' అడిగేడు విష్ణు.

''[illegible]ఫీ తాగే అలవాటు లేదు. ఆంటీ మిల్క్ ఇచ్చే[illegible] తాగేను''

[illegible]సిన్ తిన్నాక డ్రాయింగ్‌రూమ్‌కి తీసుకెళ్లి కూర్[illegible]బెట్టి, ''ఇక ఇప్పుడు చెప్పరా బాబీ నీ ప్రాబ్లె[illegible] ఏమిటో?'' అడిగేడు.

''[illegible]ప్రాబ్లెమ్ నాదికాదు. మీకు హెల్ప్ చెయ్యాలనే వచ్చాను'' బాబి నవ్వుతూ అంటుంటే 'నాకు తెలియకుండా నాకు ప్రాబ్లెమ్సా' షాక్ తిన్నాడు విష్ణు.

''[illegible]దే అంకుల్ మీకు పిల్లల్లేరు. ఎవరినన్నా పెంచుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్టు కూడా మా డాడీతో చాలాసార్లు చెప్పేరు. నన్ను మీరు దత్తత తీసుకుని పెంచుకోండి. మిమ్మల్ని డాడీగా, ఆంటీ[illegible] మమ్మీగా స్వీకరించటానికి నానుండి ఏ అభ్యం[illegible]తరము లేదు'' వాడు క్యాజువల్‌గా మాట్లాడ్డం చూస్తే విష్ణుకు తల తిరిగినట్టయింది.

''[illegible]దేవిట్రా మరి దత్తతకు మీ మమ్మీ, డాడీ ఒప్పుకోవాలిగా''

''ఒప్పుకోరని నాకూ తెలుసు. మీరు [illegible] దత్తత తీసుకోవాలంటే లీగల్ ప్రాబ్లెమ్స్ [illegible] వుంటాయని తెలుసు. ముందు నాకు [illegible] పేరెంట్స్ నుండి డైవర్సు ఇప్పించండి. ఆ తరువా[illegible] దత్తత తీసుకోండి. మీరెలాగూ లీడింగ్ లాయ[illegible] కాబట్టి నా కేసు మీరు టేకప్ చెయ్యాలి'' బాబిగాడి మాటలకు విష్ణు కంగారుపడ్డాడు.

'చాలా కాలం కిందట ఇలాగే ఓ పిల్లాడు తల్లిదండ్రుల నుండి నాకు డైవర్స్ ఇప్పించి విముక్తి కలిగించమని అమెరికా కోర్టులో కేసు వేసిన సంగతి గుర్తొచ్చింది. కాని అక్కడి పరిస్థితులు వేరు. మనదేశ పరిస్థితులు వేరు. వీడి ఆలోచన దడ పుట్టిస్తోంది' విష్ణు గాభరా పడ్డాడు.

ఇంతలో హాల్లో ఫోన్ మోగటంతో ''వెళ్లండంకుల్ అది మా ఇంటి నుండే అయ్యుంటుంది. నా గురించడిగితే నేనసలు మీ ఇంటికి రాలేదని చెప్పండి ప్లీజ్!'' అన్నాడు.

విష్ణు లేచి వెళ్లి ఫోన్ లిఫ్ట్ చెయ్యగానే అవతల్నుండి నీరజ ఏడ్పు కంఠంతో ''అన్నయ్యా మా అబ్బాయిగాని మీ ఇంటికొచ్చేడా?'' అడుగుతోంది. ఆమె కంఠంలో ఆదుర్దా, కంగారు చూసి నిజం చెప్పెయ్యాలనిపించినా కాస్త ఎడంగా నిలబడి తన వంకే చూస్తున్న బాబిగాడిని చూడగానే సర్దుకుని ''బాబిగాడు రాలేదమ్మా! వాడింట్లో లేడా? ఏ ఫ్రెండింటికైనా వెళ్లాడేమో. సాయంత్రానికల్లా వాడే వస్తాడు'' అన్నాడు.

''లేదండి. వాడు ఏ ఫ్రెండింటికీ వెళ్ళలేదని తెలిసింది. కావాలనే 'ఇల్లొదిలి వెళుతున్నాను. నాకోసం వెదకొద్దు' అని చీటీ రాసిపెట్టి రాత్రే వెళ్లిపోయేడు. నాకేవిటో భయంగా వుంది'' అవతల్నుండి ఏడుస్తున్న శబ్దం.

''ఊరుకోమ్మా, శ్రీనివాస్ నీ పక్కనే ఉన్నాడా, వుంటే ఓసారి ఫోనివ్వు'' అన్నాడు విష్ణు.

''రాత్రంతా వాడి ఫ్రెండ్సందరి ఇళ్లకూ వెళ్లి వాకబు చేసొచ్చారు. ఎవరూ వాడి గురించి ఇన్ఫర్మేషను ఇవ్వలేకపోయేరు. ఉదయమే వాడికోసం వెదకడానికి బయటికి వెళ్లేరు. దొరక్కపోతే పోలీసు రిపోర్టు ఇస్తానని చెప్పేరు. నేనే ఎందుకయినా మంచిదని మీకు ఫోన్ చేసేను'' చెప్తోంది నీరజ.

''నేనో గంటలో అక్కడుంటాను. బాబిగాడి గురించి కంగారు పడొద్దు. పిల్ల వెధవ వాడెక్కడకు వెడతాడు. ధైర్యంగా ఉండాలి'' చెప్పి ఫోన్ పెట్టేసి బాబిగాడి వంక చూసి ''పాపం, మమ్మీ డాడీ నీ గురించి చాలా కంగారు పడుతున్నారు. నువ్విక్కడు

స్నేట్టు
ఏందుకు చెప్పొద్దన్నావ్. త ్రుకదూ?'' అన్నాడు మందలింపుగా.

''నా దృష్టిలో తప్పు కా ంకుల్. వాళ్లు మానసికంగా నాకు విధించిన శి ముందు ఇది చాలా చిన్నది'' బాబిగాడు నిర్లక్ష్యంగా అన్నాడు.

''కన్నవారి మీద ఇ ంవంటి అభిప్రాయం పెంచుకోవటం మంచిది ాదు. ఇద్దరూ ఉద్యోగాలు చెయ్యటం వల్ల నీత స్పెండ్ చెయ్యటానికి టైముండదు. అంతమాత్ర ం వాళ్లకు నీమీద ప్రేమ లేదని ఊహించుకొని ఇలా బాధించటం న్యాయం కాదు'' విష్ణు అనునయంగా అన్నాడు.

''వాళ్లు నాతో స్పెండ్ యట్లేదన్న బాధ నాకు లేదంకుల్. నామీద ప్రేమ లేదని కూడా నేనటం లేదు. కాని మా ఇంటి వా వరణం నరకానికి ప్రతిరూపం. అమ్మానాన్న ఇద్ద ా ఏదో ఒక విషయం మీద పోట్లాడుకుంటూనే ుంటారు. డోర్‌క్టెన్స్ సెలక్షన్ దగ్గర్నుంచి టివి ఛ ల్ పెట్టుకునే విషయం వరకు వాళ్లెందులోనూ క ్రమైజు కారు. వాళ్లు పోట్లాట పెట్టుకోనిది ఏ సుకు వెళ్లినప్పుడు, రాత్రి నిద్రపోయేక మాత్ర . కిందటి నెల్లో నా బర్త్‌డేకి బట్టలు కొనటానికి షాపుకెళ్లేరు. అక్కడ డాడీ సెలక్షన్ మమ్మీకి నచ్చలేదు. ఇద్దరూ చెరో పేర్ తీసుకొచ్చేరు. పుట్టినరోజు నాడు ఇది వేసుకో అంటే, వేసుకో అని రెండూ నా మీ పెడితే ఆ టార్చర్ భరించలే స్కూల్ డ్రస్సు వేసుకునే వెళ్లిపోయేను. ఊ సరాలకు దూరంగా ఏదన్నా మంచి సూ జాయిన్ చేస్తే, నా భవిష్యత్తు బావుంటు ఇద్దరూ కలిసే ప్లాన్ చేసేరు. నాకు దూరంగా లని లేకపోయినా 'ఇదీ ఒకందుకు మంచిదేనని నన్నాను. అంతే ఆ విషయం మీద కూడా పోట్లాడుకున్నారు. రుషివాలీలో జా చెయ్యాలని అమ్మ అంటే, స్కూల్లో జాయిన్ చేద్దామని డాడీ ఇద్దరూ వరల్డ్ వార్ సృష్టించేరు. వాళ్లిద్దరి సర్దుబాటు మనస్తత్వం మధ్య ఓ పసివాడు నలిగిపోతున్న ధ్యాసే లేని వాళ్లకు నేను వేసిన ఈ శిక్ష సరిపో దంటారా?'' బాబిగాడి బాధేంటో విష్ణుకి మైంది. ''అసలు నిత్యం వాళ్లెందుకు పోట్లా

ఎస్. లక్ష్మీరెడ్డి

టున్నారు'' విష్ణు సాలోచన చూడ్డంలో అతడి ఫీలింగ్ అర్థం చేసుకున్న బా గాడు ''వాళ్ళ పోట్లా టకు సరైన కారణం ఉండ ంకుల్. మమ్మీకంటే ముందే డాడీ ఇంటికొచ్చేరను ండి, మమ్మీ రాగానే ''ఓ కప్పు టీ కలిపివ్వు చాల టైర్డ్‌గా వుంది'' అని అంటారో లేదో ''నాకంటే వ ందే వచ్చేరుగా. మీరే కాదు ఆఫీసులో వర్క్‌లోడ్ నేనూ అలిసిపోయి వచ్చాను. కాస్త టీ పెట్టుక ని నాకూ కొంచెం ఫ్లాస్క్‌లో వేసి ఉంచితే సంతోషించేదాన్ని'' అంటుంది మమ్మీ. దానిమీద పెద్ద వాగ్యుద్ధం జరు గుతుంది. తగవు పడి అలిసి పోయేక ఇక ఓపికలేక అప్పుడు టీ తాగి ఎవరి ప వాళ్లు చూసుకుం టారు. పండుగ వస్తే చేసే స్పె ఖర్చుల్ గురించి, ఇంటి ఖర్చుల గురించి, తాతయ్యకు పంపే డబ్బు గురించి, బంధువులొస్తే వా కు పెట్టిన ఖర్చుల గురించి వాళ్ల యుద్ధానికి ఓ అంశమంటూ ప్రత్యే కించి ఉండదు. వాళ్లకు బు చెప్పటానికయినా, దండించటానికైనా నా వయస సరిపోదు. అందుకే నా నిరసనను, నా గుండెలో ఆ ధను, నా మెంటల్ టార్చర్‌ని ఈ రూపంలో తెలియజేస్తున్నాను. దయచేసి పెద్దమనసుతో నా వ్యథను అర్థం చేసు కుని ఆ మమ్మీడాడీల నుండి నరకం లాంటి ఆ ఇంటి నుండి నాకు విముక్తి క లిగించండి. నా కేసు టేకప్ చేసి కోర్టులో వాదించై నాకు వాళ్ల నుండి డైవర్స్ ఇప్పించండి''

బాబిగాడి మనసులో వెత్తి ఆ చిన్న గుండెలో దాగిన దావానలం విష్ణుకి అర్థ ంది. విష్ణు తనింత చెప్పినా మాట్లాడకపోవటం చ సి ''అంకుల్ ఇంకా ఏవిటాలోచిస్తున్నారు. నన్ను త్తత తీసుకోటానికి వెనుకాడుతున్నారు కదూ? సి ంగా మీకు నా వల్ల ఏ ఇబ్బందీ కలక్కుండా న చుకుంటాను. ఓ మంచి కొడుకులా మీకు సా పడతాను. ఏ విష యంలోను మిమ్మల్ని బా చను. ప్రామిస్'' అంటుంటే నిష్కల్మషమైన పసివాడి మాట లకు, ఆ చిన్ని మనసులోని మ తకు విష్ణు కరిగిపో యేడు. చటుక్కున ఎదలో పొ మువుకున్నాడు.

'ఇంత మంచి పిల్లాడిని ంది కూడా వీడి ప్రేమకు నోచుకోని ఆ తల్లి ండ్రు లెంత దురదృష్టవంతులు' అనుకు న్నాడు బాధగా.

''బాబీ ఒకసారి మీ మ మ్మడా డీతో నీ విషయం మ ట్లాడి చూస్తాను. నీ బాధేవిటో అ రిస్తే నీకోసమన్నా వాళ్లు మారే ప్రయత్నం చేస్తారేమో చూద్దాం''

''వాళ్ళు మీరెన్ని చెప్పినా మారలే రంకుల్. వాళ్ల సంగతి నాకు తెలుసు''

''అలా అనకు. నన్నొక సారి ప్రయత్నించనీ'' రిక్వెస్టు చేసేడు విష్ణు.

''ఓకే. అయితే నేను మీ ఇంట్లో ఉన్నట్టు చెప్పొద్దు. బయట్నుంచి మిమ్మల్ని నేను కాంటాక్టు చేసినట్టు చెప్పండి'' అంటూ విష్ణు ఏం చేయాలో ప్లాను కూడా బాబిగాడే చెప్పేడు.

★★★

''మీరా అన్నయ్యా! రండి. చూడండి వాడేం చేసాడో'' నీరజ విష్ణును లోపలికి ఆహ్వానించి కన్నీరు పెట్టుకుంది.

''వాడెందుకు ఇల్లొదిలి వెళ్లాడో ఆ కారణం ఏమన్నా తెలిసిందా?'' విష్ణు అడిగేడు.

''వేరే కారణాలేముంటాయి తినుండలేక ఇలా హింస పెడుతున్నాడు'' శ్రీనివాస్ విసుగ్గా అన్నారు.

''అవునన్నయ్యా వాడికేం లోటు చేసేం చెప్పండి. మేమిద్దరం సంపాదిస్తున్నదంతా వాడికేగా. వాడు తప్ప మాకింకెవరున్నారని. రెండో బిడ్డ బర్డెన్ భరించలేక ఒకడితోనే సరిపెట్టుకుని ప్రాణాలన్నీ వాడిమీదేగా పెట్టుకున్నాం'' నీరజ కళ్ళొత్తుకుంది.

''నిజమే కాని వాడి మనసులో ఏ బాధా లేకుంటే వాడెందుకు ఇల్లొదిలిపెట్టి వెడతారు. నిజం చెప్పండి మీరిద్దరు తరచూ వాడిముందే పోట్లాడుకుంటారా?'' అడిగేడు.

''పోట్లాడుకుంటే మధ్యలో వాడికొచ్చిన ఇబ్బం దేముంది? బయట అలిసిపోయొస్తాం. ఏవో చికా కుల్తో పోట్లాడుకుని ఉండొచ్చు. దాని గురించి మేమేం పట్టించుకోనప్పుడు వాడికెందుకు బాధ'' శ్రీనివాస్ అన్నాడు.

'బాబిగాడు చెప్పింది కర్రెక్టే. ఇటువంటి తల్లిదం డ్రుల్ని మార్చటం ఎవరివల్లవుతుంది?' అనుకు న్నాడు మనసులో విష్ణు. ''కానీ వాడి బాధ అదే. మీ పోట్లాటల్తో విసిగి వాడు మీకు దూరంగా వెళ్లేడు''

'అది మీకెలా తెలుసు?'' అడిగేడు శ్రీని వాస్.

''వాడింతకు ముందే మా ఇంటికి ఫోన్ చేసి చెప్పేడు. మీరిద్దరూ డైవోర్సు తీసుకుంటే అప్పుడె వరి దగ్గరుండేదీ వాడే నిర్ణయించుకుంటాడట. కలిసి పోట్లాడుకునే బదులు విడిపోయి హాయిగా ఉండమన్నదే వాడి సలహా'' విష్ణు చెప్పేసరికి శ్రీనివాస్ మండిపడ్డాడు.

''మమ్మల్ని డైవోర్స్ తీసుకోమని చెప్పటా వాడెవడు. ఒకవేళ వాడు చెప్పినందుకు కా యినా, మా ఇద్దరికీ సంసారం మీద విసుగొచ్చి పోయినా వాడు మటుకు నా దగ్గరుండాల్సిన లేదు. తొమ్మిది నెలలు మోసి మోజుగా కన్న ఆమే కాబట్టి ఆమెకే అప్పగించండి'' అన్నాడు కోపంగా.

''మీకవసరం లేనిది నాకేనా కావాలి! కొడుకు కాబట్టి మీ దగ్గరే అట్టేపెట్టుకోండి. ఏం చేసుకుంటారో మీ ఇష్టం'' నీరజ మండిపడుతూ విసురుగా లోపలికి వెళ్లిపోయింది.

ఇప్పటి వరకు కొడుకు కన్పించలేదని ఒకరు, కొడుకు కోసం ఊరంతా వెదికి, వెదికి అలిసి ఏడ్చిన తల్లిదండ్రులు వీళ్లేనా అన్పించింది విష్ణుకి. ఆర్థిక పరిపుష్టి, సోషల్‌స్టేటస్ వాళ్లిద్దరిలో వివేకాన్ని నశింపచేసి ఇగోని పెంచింది. ఒకరికొకరు తీసిపో మని నిరూపించే ప్రయత్నమేకాని, వాళ్లకేం కావాలో తెలియని మూర్ఖత్వంలో కొట్టుకుపోతున్నారు. ఇటువంటి వారి నీడలో బాబిగాడు మనశ్శాంతిగా బతకలేడన్నది నిజం.

పాపం! వీరి ప్రవర్తనతో వాడెంత విసిగిపో యాడో అర్థమవుతూనే వుంది.

''చూడండి శ్రీనివాస్. మీ ఇద్దరి జవాబు వాడూహించిందే కాబట్టి మీ నుండి తనకు సెపరే షన్ కావాలని నా ద్వారా కోర్టుకు వెళ్లాలనుకుంటు న్నాడు. వాడి కేసును టేకప్ చేసిన లాయరుగా త్వర లోనే కోర్టుద్వారా సమన్లు పంపబోతున్నాను. అందుకున్నాక జవాబు సిద్ధం చేసుకోండి. కోర్టులు, గొడవలు విసుగనుకుంటే కామ్‌గా వాడికి ఇరవై ఒక్కేళ్లు వచ్చే వరకు మీకో కొడుకున్నాడన్న సంగతే మర్చిపోండి. వాడొస్థాయికి వచ్చేక మీలో అప్పటికే మన్నా మార్పంటూ వస్తే ఓ మంచి జడ్జిమెంట్ వాడే ఇస్తాడు. అప్పటి వరకూ వాడిని ఊటీలోనో, రుషీవాలీలోనో జాయిన్ చేసేమని తృప్తి పడండి.

మీరేం చెయ్యాలనుకుంటున్నారో ఇద్దరూ కలిసి ఆలోచించుకుని ఓ డెసి షన్ తీసుకుని నాకు ఫోన్ చెయ్యండి. ఆ విషయంలోనైనా మీ ఇద్దరిదీ ఒక్క మాటయితే బాబిగాడికి సంతృప్తిగా ఉంటుంది'' చెప్పి మరో మాటకు అవ కాశమివ్వకుండా వెళ్ళిపోయేడు విష్ణు.